
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రతలు గరిష్టం: 36.0 కనిష్టం: 24.0
ANDHRAJYOTHY
5

నాగర్‌కర్నూల్
జిల్లా వార్తలు
శనివారం 9 మార్చి 2024


ఖిల్లాఘణపురం మండలం వెంకయ్య గుట్టపై వెలుగుతున్న మహాజ్యోతి


మహబూబ్‌నగర్‌లో భక్తులకు అల్పాహారం పంపిణీ

వనపర్తి జిల్లా పామాపురం వద్ద ఈశ్వరుడిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు



అచ్చంపేటలోని ఉమామహేశ్వర ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు



మహబూబ్‌నగర్ నీలకంఠ స్వామి ఆలయం వద్ద పూజలు చేస్తున్న భక్తులు


మహబూబ్‌నగర్‌లోని సాంబ శివ ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు




మహబూబ్‌నగర్‌లోని సాంబశివ ఆలయంలో పూజలందుకున్న స్వామి వారు


సోమశిల సోమేశ్వర ఆలయం వద్ద భక్తుల కిటకిట


లింగాల గట్టులో స్నానాలు చేస్తున్న భక్తులు

శంభో శంకర



మహా శివరాత్రి వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు పోటెత్తారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా శివనామస్మరణ మారుమోగింది.

అలంపూర్‌లోని జోగుళాంబ, అచ్చంపేటలోని ఉమా మహేశ్వరం, కొల్లాపూర్‌లోని లలితాంబిక సోమేశ్వర ఆలయాలకు భక్తులు పోటెత్తారు.

అలంపూర్ వద్ద తుంగభద్ర నదిలో, సోమశిల వద్ద కృష్ణానదిలో, అచ్చంపేటలోని ఉమామహేశ్వరం పాపనాశని గుండంలో పుణ్య స్నానాలు ఆచరించారు. రాత్రంతా జాగారం చేసి, శివుడిని స్మరించుకున్నారు.

- ఆంధ్రజ్యోతి, నెట్‌వర్క్


అలంపూర్‌లో సెల్ఫీలు దిగుతున్న భక్తులు


మహబూబ్‌నగర్ నీలకంఠస్వామి ఆలయంలో శివలింగానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళ


నారాయణపేట బారంబావి మనోహరేశ్వర స్వామి ఆలయంలో పూజలందుకున్న శివలింగం


సోమశిల వద్ద కృష్ణానదిలో స్నానాలు చేస్తున్న భక్తులు

మహాకుంభాభిషేకం

అలంపూర్: మహా శివరాత్రి వేడుకల్లో భాగంగా జోగుళాంబ గద్వాల జిల్లా దక్షిణకాశి అలంపూర్ క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన మహా కుంబాభిషేకం కార్యక్రమానికి భక్తులు పోటెత్తారు. శ్రీశైల క్షేత్రానికి ఈ ఆలయం పశ్చిమ ద్వారంలో ఉంటుంది. మహా కుంబాభిషేకం సందర్భంగా రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు తరలి రావడంతో దర్శనం కోసం గంటల తరబడి లైన్లలో వేచి చూశారు. జోగుళాంబదేవి, బాలబ్రహ్మేశ్వరస్వామి వార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో చలువ పందిళ్లు, మంచినీరు, వైద్యం, అల్పాహారం వంటివి ఏర్పాటు చేశారు. భక్తులు దర్శించుకునేందుకు తుంగభద్ర నది పుష్కరఘాట్ వద్ద మహాశివుడి విగ్రహ నమూనాను ఏర్పాటు చేశారు. అక్కడ భక్తులు సెల్ఫీలు దిగారు. అలంపూర్ క్షేత్రంలో మహా కుంబాభిషేకాన్ని ఆలయ చాలా రోజుల తర్వాత నిర్వహించారు. 2009 తుంగభద్ర నది వరదల్లో నీటి ముంపునకు గురైనప్పుడు ఆలయ పునఃప్రారంభంలో భాగంగా మహాకుంబాభిషేకాన్ని చేపట్టారు. ఆ తర్వాత ఇప్పుడు నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ బీఎం సంతోష్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


మహాకుంబాభిషేకం నిర్వహిస్తున్న పూజారులు

లింగాల గట్టులో పుణ్యస్నానాలు

- దుస్తులు మార్చుకునేందుకు గదులు లేక మహిళల ఇబ్బందులు

దోమలపెంట: మహాశివరాత్రి సందర్భంగా ఎడమ పాతాళగంగలో భక్తులు శుక్రవారం తెల్లవారు జాము నుంచే పుణ్య స్నానాలు చేశారు. పుష్కర ఘాట్ వద్ద స్నానాలు చేసి, కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత భ్రమరాంభ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకునేందుకు శ్రీశైలం వెళ్లారు. ఇక్కడ మరుగుదొడ్లు, మూత్ర శాలలు, దుస్తులు మార్చుకునేందుకు గదులు లేకపోవడంతో మహిళా భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఎడమ పాతాళగంగలో నిత్యం వేలాది మంది భక్తులు స్నానాలు చేస్తుంటారు. రద్దీ ఎక్కువ ఉన్న రోజుల్లోనైనా అధికారులు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

దూకుడు పెంచిన పార్టీలు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు అభ్యర్థుల ఖరారు

- పార్లమెంట్ ఎన్నికలకు టికెట్లు ప్రకటిస్తున్న ప్రధాన పార్టీలు
- పాలమూరు ప్రజాదీవెన సభతో కాంగ్రెస్ నేతల్లో జోష్
- ఖరారు కాని ఓచోట బీజేపీ, మరోచోట కాంగ్రెస్ అభ్యర్థులు
- బీఆర్‌ఎస్, బీఎస్పీ పొత్తుతో ఆర్‌ఎస్పీకే నాగర్‌కర్నూల్ టికెట్

మహబూబ్‌నగర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కాగా.. ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికలకు కూడా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరుగబోతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, అమలు చేస్తున్న పథకాలతో జోష్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యక్రమాల రూపకల్పన చేస్తుండగా.. బీజేపీ కూడా కౌంటర్, ప్రత్యేక ప్రచార శైలితో ముందుకెళ్తోంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థులను ప్రధాన పార్టీలు ప్రకటిస్తున్నాయి. టికెట్ కోసం పోటీ ఎక్కువగా ఉన్న స్థానాల్లో ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. షెడ్యూల్ విడుదలైన తర్వాత ఆ టికెట్లను ఎవరికి ఇచ్చేది ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే ఈసారి విభిన్న పోరు నెలకొననుంది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ లోక్‌సభల పరిధిలో గతంలో అన్ని నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలే ఉండగా.. ఈసారి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో మొత్తం నియోజకవర్గాలు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఐదు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. ఈ కారణంగా తాము రెండు పార్లమెంట్ స్థానాలను దక్కించుకుంటామనే ధీమా కాంగ్రెస్ నాయకుల్లో ఉంది. అయితే.. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే లేకపోయినప్పటికీ.. బీజేపీ పార్టీ అభ్యర్థి రెండో స్థానంలో నిలిచారు. ఇప్పుడు కూడా తమకు ఎమ్మెల్యేలు లేకున్నా.. ప్రజలు ఓటేస్తారనే భావనలో వారు ఉన్నారు. ఇక మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు ఫుల్‌జోష్‌లో ఉన్న బీఆర్‌ఎస్ నాయకులు.. ఓటమితో స్తబ్దుగా మారిపోయారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు చేర్చుకుంటున్నా.. పట్టించుకోవడం లేదు. దీంతో బీఆర్‌ఎస్ నాయకుల్లో నైరాశ్యం నెలకొంది. ఇప్పటికే పలు మునిసిపాలిటీలు హస్తగతం అవుతుండగా.. మరికొన్నింటిలో నోటీసులు ఇచ్చారు. బీఆర్‌ఎస్‌పై అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు దాడి చేస్తున్నాయి. గత వైఫల్యాలను ఎండగడుతున్నాయి. మహబూబ్‌నగర్ స్థానం నుంచి మొన్నటి అభ్యర్థి ప్రకటన ముందు వరకు మాజీ ఎమ్మెల్యేలు పలువురు పోటీచేస్తారని ఊహాగానాలు వినిపించినా ప్రస్తుత ఎంపీకే ఆమోదం తెలిపారు.


మహబూబ్‌నగర్‌లో ఇటీవల నిర్వహించిన ప్రజా దీవెన సభలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు..

స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి రాజీనామాతో.. వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ప్రధాన పార్టీలు అభ్యర్థులను ఖరారు చేశాయి. ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ప్రచారంలోకి వచ్చిన మన్నె జీవన్‌రెడ్డి పేరును సీఎం రేవంత్‌రెడ్డి అధికారికంగా పాలమూరు ప్రజాదీవెన సభలో ప్రకటించారు. అలాగే ఒక రోజు తర్వాత గురువారం బీఆర్‌ఎస్ పార్టీ తమ ఎమ్మెల్సీ అభ్యర్థిగా షాద్‌నగర్‌కు చెందిన నవీన్ కుమార్‌రెడ్డిని ప్రకటించింది. వాస్తవానికి పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్‌కే స్థానిక సంస్థల్లో పట్టు ఉంది. గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులే అధికంగా విజయం సాధించారు. ఇతర పార్టీల వారు విజయం సాధించినప్పటికీ.. తర్వాత బీఆర్‌ఎస్‌లోకి చేరిపోయారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి చెందడంతో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులంతా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మొన్నటి వరకు ఇతర పార్టీల నుంచి చేరికలను ప్రోత్సహించమని భీష్మించిన కాంగ్రెస్ మ్మెల్యేలు కూడా గేట్లను బార్లా తెరిచారు. అది కూడా ప్రజాప్రతినిధులకే ఎక్కువగా అవకాశం ఇస్తున్నారు. ఎన్నికల సమయానికి ఓట్లను కాపాడుకునే ప్రయత్నంలో బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యేలు, చేర్చుకునే ప్రయత్నంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండనున్నారు. వీరిద్దరు కాకుండా స్వతంత్రంగా కొంతమంది పోటీ చేస్తున్నప్పటికీ.. ప్రధాన పోటీ ఇద్దరి మధ్యలోనే ఉండనుంది.

ఖరారు కాని ఎంపీ టికెట్లు

రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎంపీ సీట్లపై తకరారు కొనసాగుతోంది. మహబూబ్‌నగర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి పేరును రేవంత్‌రెడ్డి కోస్గి సభలోనే ప్రకటించగా, నాగర్‌కర్నూల్ నుంచి ఎవరికి టికెట్ ఇస్తారనే విషయంలో మాత్రం స్పష్టత రావడం లేదు. ఇక్కడ డాక్టర్ మల్లు రవి, డాక్టర్ సంపత్‌కుమార్ ప్రధాన పోటీదారులుగా ఉన్నారు. ఇద్దరూ సీరియస్‌గా ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గం మొత్తం ఫ్లెక్సీలు, హోర్డింగులతో తమ బలప్రదర్శన చేస్తున్నారు. మల్లు రవి ఎమ్మెల్యేలతో తీర్మానాలు చేయించగా.. సంపత్‌కుమార్ రేవంత్ రెడ్డి, ఏఐసీసీ పెద్దలనే నమ్ముకున్నారు. రెండో జాబితాలో ఈ స్థానంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక బీజేపీది కాంగ్రెస్‌కు రివర్స్‌గా ఉంది. కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ అభ్యర్థిని ప్రకటించకపోగా.. బీజేపీ మహబూబ్‌నగర్ అభ్యర్థిని ప్రకటించలేదు. నాగర్‌కర్నూల్ బీజేపీ అభ్యర్థిగా పోతుగంటి భరత్‌ప్రసాద్‌ను ఎంపిక చేసిన ఆ పార్టీ.. మహబూబ్‌నగర్‌పై మాత్రం నిర్ణయం తీసుకోవడం లేదు. ఇక్కడ బీజేపీ అగ్రనేతలుగా ఉన్న డీకే అరుణ, ఏపీ జితేందర్‌రెడ్డి టికెట్లు ఆశిస్తుండటంతో పీటముడి వీడటం లేదు. బీఆర్‌ఎస్ పరిస్థితి కూడా అలాగే ఉంది. మహబూబ్‌నగర్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికే టిక్కెట్ కేటాయించగా.. నాగర్‌కర్నూల్ హోల్డ్‌లో పెట్టారు. ఇక్కడి సిట్టింగ్ ఎంపీ రాములు బీజేపీలోకి వెళ్లగా.. ఆయన కొడుకుకు ఆ పార్టీ టికెట్ కూడా దక్కింది. అలాగే బీఆర్‌ఎస్- బీఎస్పీ మధ్యలో పొత్తు పొడవడంతో బీఎస్పీ అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ నుంచి పోటీచేసే అవకాశం ఉంది.


మహబూబ్‌నగర్‌లో సురవరం డిజిటల్ ప్రచార వాహనాలను ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

కల్యాణ వైభోగం

- భౌరాపూర్‌లో భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వివాహం
- చెంచుల సంప్రదాయం ప్రకారం వేడుకలు

అచ్చంపేట, మార్చి 8: దట్టమైన నల్లమల అభయారణ్యంలో భౌరాపూర్ వద్ద వెలిసిన భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కల్యాణం శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ చెంచుపెంటల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చెంచుల కోసం ప్రభుత్వం ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించింది. చెంచుల ఆడపడుచు అయిన భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి వివాహాన్ని చెంచు పూజారులు మల్లయ్య, లింగమయ్య, గురువయ్య అయోధ్య వారి సంప్రదాయం ప్రకారం నిర్వహించారు. పెళ్లి కూతురు తరఫున ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అనురాధ దంపతులు, పెళ్లి కుమారుడు మల్లికార్జున స్వామి తరఫున సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్‌రెడ్డి దంపతులు పెద్దలుగా పాల్గొని, ఎదుర్కోలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను మేళతాళాలతో తీసుకొచ్చి, కల్యాణం జరిపించారు. అంతకు ముందు బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచులు సంప్రదాయ నృత్యాలు చేశారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అధికారులు భక్తులకు వసతులను ఏర్పాటు చేశారు. సీఐ రవీందర్, ఎస్‌ఐ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

కల్యాణ మండపం నిర్మాణం: ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఏటా జరిగే భ్రమరాంబికా దేవి, మల్లికార్జున స్వామి కల్యాణాన్ని నిర్వహించేందుకు వచ్చే ఏడాది వరకు మండపాన్ని నిర్మించేలా చర్యలు తీసుకుంటామని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ చెప్పారు. స్నానాలు చేసేందుకు ఘాట్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. నల్లమలలో జీవించే చెంచుల సమస్యలను ఒక్కోటి పరిష్కరిస్తానని చెప్పారు. స్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని కోరారు. వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ చెంచుల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ, డీటీడీఏ, అటవీ, పోలీస్, వైద్యం, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


నాగర్‌కర్నూలు జిల్లా భౌరాపూర్‌లో భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి దంపతులు














'ఉపాధ్యాయ' వ్యాపారులు

- విధులకు డుమ్మా..
- రియల్ ఎస్టేట్, చీటీలు, ప్రైవేట్ స్కూళ్ల నిర్వహణ
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 30 శాతం మంది ఇదే పనిలో..
- వారి స్థానంలో వలంటీర్ల నియామకం
- విద్యా బోధనపై తీవ్ర ప్రభావం
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ఓవైపు విద్యాభివృద్ధికి కృషి చేస్తుంటే ఉపాధ్యాయులు మాత్రం సొంత వ్యాపకాల్లో మునిగి తేలుతున్నారు. మొదటి తారీఖు వచ్చిందంటే రూ.లక్షల్లో వేతనాలు పొందుతూ, పాఠశాలలకు మాత్రం డుమ్మా కొడుతున్నారు. కొందరు ఉపాధ్యాయులు వారి స్థానంలో వలంటీర్లను నియమిస్తుండగా, మరికొందరు విద్యాశాఖ అధికారులను, అక్కడి హెచ్‌ఎంను మేనేజ్ చేసుకొని వ్యాపారాల్లో మునిగి తేలుతున్నారు. దాంతో విద్యా బోధనపై తీవ్ర ప్రభావం పడుతోంది.

- మహబూబ్‌నగర్ విద్యావిభాగం

ఉమ్మడి పాలమూరు జిల్లాలో విద్యాశాఖ లెక్కల ప్రకారం సుమారు 13,256 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో 70 శాతం మంది ఉపాధ్యాయులు తమ వృత్తికి న్యాయం చేస్తున్నారు. మిగతా వారు మొదటి తారీఖున జీతం వస్తుంది.. పోకున్నా జీతం వస్తుందిలే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. చాలామంది ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ వ్యాపారంపై, కొందరు చిటీల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఇంకొందరైతే ఏకంగా పాఠశాలల్లోనే తోటి ఉపాధ్యాయులతో కలిసి చిటీల వ్యాపారం చేస్తున్నారు. ఇందులో మండల విద్యాశాఖ అధికారులు సైతం ఉన్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోక తప్పదు. ఇక, మారుమూల గ్రామీణ, తండా పాఠశాలల్లో పట్టుమని పదిమంది పిల్లలు కూడా ఉండని చోట ఏకోపాధ్యాయులది ఆడిందే ఆట.. పాడిందే పాట.

మచ్చుకు కొన్ని...

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఓ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పాఠశాలకు వెళ్లకుండా తన స్థానంలో ఓ నిరుద్యోగిని వలంటీర్‌గా నియమించుకున్నాడు. ఈయన నెలల తరబడి విధులకు డుమ్మా కొట్టినా జిల్లా విద్యాశాఖ అధికారి కానీ, మండల విద్యాశాఖ అధికారి కానీ పట్టించుకోలేదు. తాజాగా విద్యార్థి సంఘాల నాయకులు, ప్రతికల్లో వచ్చిన సమాచారంతో సదరు టీచర్‌ను సస్పెండ్ చేశారు.

● నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలంలోని ఓ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు బయోమెట్రిక్ మిషన్‌ను ఇంటికే తీసుకెళ్లాడు. ఇంటినుంచే పాఠశాలకు హాజరైనట్లు మిషన్‌ను ఉపయోగించాడు. విషయం తెలిసిన అధికారులు అతన్ని సస్పెండ్ చేశారు.

● మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండల పరిధిలోని ఓ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అత్యధికంగా ప్లాట్లు సేల్స్ చేయడంతో ఆయన్ను సదరు రియల్టర్లు విదేశాలకు తీసుకెళ్లారు. విదేశాలకు టూర్ ట్రిప్ వెళ్లిన సదరు టీచర్ అధికారుల అనుమతి తీసుకోలేదు.

● మహబూబ్‌నగర్ జిల్లాలో ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లకుండా వలంటీర్లతో పాఠశాలను కొనసాగిస్తున్నారు.

● ఇక ప్రైవేట్ విద్యా సంస్థలు నడిపే ఉపాధ్యాయులైతే పాఠశాలకు పోయామా, వచ్చామా అన్న విధంగా విధులు నిర్వహిస్తున్నారు. వారంటేనే విద్యాశాఖకు భయం. వారు పాఠశాలకు పోయినా.. పోకున్నా పట్టించుకోరు.





అమలుకు నోచుకోని పావలా వడ్డీ

» మహిళా సంఘాలకు అందని డబ్బులు
» నేడు, రేపు అంటూ నాన్చుతున్న అధికారులు

అయిజ, మార్చి 8 : మహిళా సంఘ సభ్యులకు అందాల్సిన వడ్డీ డబ్బులు అందకుండా పోతున్నాయి. నేడు, రేపు అంటూ ఏళ్ల తరబడి నాన్చుతూనే ఉన్నారు. దీని కారణంగా మహిళలకు ఆర్థిక స్వావలంబన చేకూరటం లేదు.

మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పావలా వడ్డీ పేరుతో పథకాన్ని కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వడ్డీలేని రుణాలుగా రూపాంతరం చెందిందే తప్ప పథకం పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవటం లేదు. బ్యాంకు లింకేజీ పేరుతో ప్రతీ సంవత్సరం కోట్లాది రూపాయలు రుణం కింద మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్నారు. క్రమం తప్పక కంతు(విడత)ల వారీగా చెల్లించిన వారికి తీసుకున్న రుణం పూర్తయిన అనంతరం తిరిగి వారు చెల్లించిన మొత్తం జమ చేసుకుని, తిరిగి వడ్డీ డబ్బులను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే ప్రభుత్వం జమ చేస్తోంది.

జోగుళాంబ గద్వాల జిల్లాలో...

జోగుళాంబ గద్వాల జిల్లాలో 13 మండలాలు ఉన్నాయి. ఆయా మండలాల పరిధిలో కలుపుకుని మొత్తంగా గ్రామైక్య సంఘాలు 310 ఉన్నాయి. అందులో 8,120 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. వాటిలో 90,800 మంది మహిళా సభ్యులు ఉన్నారు.

వడ్డీ బకాయిలు ఇలా...

మహిళా సంఘం సభ్యులకు ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీ డబ్బులు ఇలా ఉన్నాయి. 2018-19 సంవత్సరంలో 4,548 సంఘాలకు గాను రూ.మూడు కోట్ల 44 లక్షలు రావల్సి ఉంది. 2019-20 సంవత్సరానికి గాను 4,864 సంఘాలకు గాను రూ.మూడు కోట్ల 95 లక్షలు చెల్లించాల్సి ఉంది. 2020-21 సంవత్సరంలో 4,761 సంఘం సభ్యులకు రూ.ఎనిమిది కోట్ల 73 లక్షలు చెల్లించాల్సి ఉంది. 2021-22 సంవత్సరంలో 5,404 సంఘాలకు గాను రూ.12కోట్ల ఎనిమిది లక్షలు చెల్లించాల్సి ఉంది. 2022-23 సంవత్సరంలో 5,520 సంఘాలకు గాను రూ.12 కోట్ల 50 లక్షలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.

ఒకే ఒక్కసారి మాత్రమే..

రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఒకే ఒక్కసారి మాత్రమే వడ్డీ డబ్బులను ప్రభుత్వం విడుదల చేసింది. 2016-17, 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీ నిధులు 2019 సంవత్సరంలో వచ్చాయి. అతి తక్కువ వడ్డీ డబ్బులు మహిళా సంఘ సభ్యుల వారివారి బ్యాంకు ఖాతాలో జమ చేశారు. అది మొదలు నేటికీ వడ్డీ నిధులు విడుదల చేయలేదు. 2018-19 నుంచి 2022-23 బకాయిలు విడుదల కాలేదు. జిల్లా మొత్తంగా నేటి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.40.07 కోట్ల మహిళా సంఘాల వడ్డీ డబ్బులు అందాల్సి ఉంది.

తీసుకున్న రుణాలతో..

మహిళా సంఘం సభ్యులు బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలతో వ్యాపారం చేస్తూ ఆర్థికంగా కాస్త బలపడుతున్నారు.

బర్రెలు, గొర్రెలు కొనుగోలు చేయటం, విస్తర్ల తయారీ కేంద్రం, వాటర్‌ప్లాంటు ఏర్పాటు, పిండి, కారం గిర్నీ ఏర్పాటు, చెప్పులు కుట్టడం, వడియాలు, అప్పడాలు, టైలరింగ్, చిన్నపాటి కుటీర పరిశ్రమలతో ఉపాధి పొందుతున్నారు. ఇలా వారి కుటుంబానికి కాస్త అండగా ఉంటున్నారు. ప్రభుత్వం వడ్డీ డబ్బులు చెల్లించకపోవటంతో ఆర్థికంగా వారు కష్టాలు పడుతున్నారు. కుటుంబ అవసరానికి ఒక్కోసారి ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీతో అప్పులు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మహిళల ఆర్థిక స్వావలంబన గురించి ఆలోచించి వడ్డీ నిధులు జమ చేయాలని మహిళా సంఘం సభ్యులు కోరుతున్నారు.



రాజోలి మండలం చిన్నధన్వాడలో బ్యాంకు రుణం కోసం సమావేశమైన మహిళా సంఘం సభ్యులు(ఫైల్)



పాఠశాల విద్యార్థుల దుస్తులు కుట్టి ఉపాధి పొందుతున్న అయిజ మహిళా సంఘం సభ్యులు

ప్రభుత్వం నుంచి రావల్సి ఉంది..

ఇప్పటివరకు మహిళా సంఘం సభ్యులకు సంబంధించి వడ్డీ విషయమై ఎలాంటి నిధులు విడుదల కాలేదు. ప్రభుత్వ నిర్ణయం మేరకు ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం అర్హులైన వారిని గుర్తించి నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. ప్రభుత్వ ఆదేశం మేరకు మేము పనిచేస్తాం.

- నర్సింగరావు, డీఆర్‌డీవో

వస్తున్న రైలుకు ఎదురుగా నిలబడి యువకుడు ఆత్మహత్య

గద్వాల క్రైం, మార్చి 8 : వస్తున్న రైలుకు ఎదురుగా నిలబడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా పరిధిలోని మేళ్లచెరువు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బోయ రవి(23) ఏడు సంవత్సరాల నుంచి మానసిక వ్యాధితో బాధపడుతున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో మేళ్లచెరువు గ్రామ సమీపంలో కాచిగూడ నుంచి డోన్ వైపు వెళ్లే రైలుకు ఎదురుగా నిలబడగా రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడు అవివాహితుడు. కాగా, తల్లిదండ్రులు, ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు హెచ్‌సీ వివరించారు.

పాముకాటుతో వృద్ధుడి మృతి



దొబ్బలయ్య (ఫైల్)

వీపనగండ్ల, మార్చి 8 : నాగుపాముతో సహా అన్నిరకాల పాములను అలవోకగా పట్టే వృద్ధుడు పాముకాటుతో మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వీపనగండ్లకు చెందిన ఎరుకలి దొబ్బలయ్య (70) యువకుడిగా ఉన్నప్పటి నుంచి పాములు పడుతుండేవాడు. పట్టిన పాములను అడవిలో వదిలివేయడం, కొన్నింటిని ఆడించటం వంటివి చేస్తూ కొంత సొమ్ము చేసుకునేవాడు. ఇలా వచ్చిన కొంత డబ్బుతో పాటు కులవృత్తి చేసుకుంటూ కుటుంబ పోషణ సాగించేవాడు. మండలంలోని ఏ ఊర్లోనైనా, ఇళ్లల్లో, పొలాల వద్ద దొడ్లల్లో పాములు కన్పిస్తే ఎరుకలి దొబ్బలయ్య గుర్తొచ్చేవాడు. అటువంటి దొబ్బలయ్య శుక్రవారం తన ఇంట్లో ఆడించేందుకు ఉంచిన పామును పట్టేందుకు వెళ్లి పాముకాటుకు గురయ్యాడు. పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దొబ్బలయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

ఇన్నోవా, బైక్ ఢీకొని ఒకరికి గాయాలు

పెద్దమందడి, మార్చి 8 : వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు స్టేజీ 44వ జాతీయ రహదారి వద్ద కారు, బైక్ ఢీకొట్టడంతో ఒకరికి గాయాలయ్యాయి. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. వెల్టూరు గ్రామానికి చెందిన బత్తుల ఎల్లన్న టీవీఎస్ మోపెడ్‌పై గ్రామ స్టేజీ వద్ద కుడివైపునకు మళ్లుతుండగా కర్నూల్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఇన్నోవా వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఎల్లన్నకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108లో క్షతగాత్రుడిని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తాము ఘటనా స్థలానికి చేరుకొని రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడి

» పది మంది అరెస్టు

భూత్పూర్, మార్చి 8 : కోడి పందేలు ఆడుతున్న స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి, పది మంది పందెంరాయుళ్లను అరెస్టు చేశారు. ఈ సంఘటన శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పాతమొల్గర గ్రామ శివారులోని వ్యవసాయ పంట పొలాల వద్ద కొంత మంది కోడి పందేలు ఆడుతుండగా పోలీసులు దాడులు చేశారు. దాడుల్లో పదిమంది పందెంరాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. దాడిలో రూ.1600 నగదుతో పాటు, ఐదు కోళ్లను స్వాధీనం చేసుకొని, ఏడు మోటార్‌సైకిళ్లను సీజ్ చేశారు. ఎవరైనా కోడి పందేలు ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు.

యువతిపై కత్తితో దాడికి యత్నం

» చుట్టుపక్కల ఉన్నవారు పట్టుకొని యువకునికి దేహశుద్ధి
» ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నాగర్‌కర్నూల్ క్రైం, మార్చి 8 : యువతిపై కత్తితో దాడి చేసేందుకు ప్రయత్నించిన యువకునికి దేహశుద్ధి చేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బిజినేపల్లి మండలం నందివడ్డెమాన్ గ్రామానికి చెందిన అహ్మద్ అనే యువకుడు జిల్లా కేంద్రంలోని ఒక మోటారు వైండింగ్ షాపులో పని చేస్తున్నాడు. జిల్లా కేంద్రానికి కంప్యూటర్ కోచింగ్ కోసం వస్తున్న యువతితో పరిచయం ఏర్పడింది. యువతికి మరో యువకుడితో పరిచయం ఉందనే అనుమానంతో ఆ యువతిపై గురువారం నాగర్‌కర్నూల్ బస్టాండ్‌లో కత్తితో పొడిచేందుకు ప్రయత్నించాడు. చుట్టుపక్కల ఉన్నవారు ఆ యువకున్ని పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఘటనపై శుక్రవారం నాగర్‌కర్నూల్ పోలీసులను వివరణ కోరగా విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

గొర్రెల పైసలు వాపస్

» జిల్లాలో డీడీలు కట్టిన 11,929 మంది లబ్ధిదారులు
» 1,377మందికి మాత్రమే యూనిట్ల అందజేత



గొర్రెలు

పాలమూరు, మార్చి 8 : కులవృత్తులు చేసుకుని జీవించే వారికి బాసటగా నిలవాలని గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2017 మే నెలలో మొదటి విడత గొర్రెల పథకాన్ని ప్రారంభించింది. గొల్ల, కురుమల జీవితాల్లో వెలుగులు నింపి, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చేందుకు తీసుకున్న నిర్ణయమని ప్రభుత్వం ప్రకటించింది. రెండో విడతగా 2023లో గొర్రెలు పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించటంతో లబ్ధిదారులు తమ వాటాను కట్టారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్కో లబ్ధిదారుడు డీడీల రూపంలో రూ.43,750ల చొప్పున(ఒక్కో యూనిట్ విలువ రూ.1,75,000) 11,929 మంది జూన్-ఆగస్టు మధ్యలో డీడీలు కట్టారు. అందులో 1,377 మంది లబ్ధిదారులకు గొర్రెలను అందించారు. మిగిలిన 10,552 మందికి యూనిట్లు అందజేయలేదు. డీడీల రూపంలో డబ్బు కట్టి ఆరు మాసాలు గడిచినా నేటికీ గొర్రెలు పంపిణీ చేయలేదు. దీంతో గొర్రెలైనా ఇవ్వండి.. తమ డబ్బయినా వాపస్ ఇవ్వండంటూ గొల్ల కురుమలు డిమాండ్ చేస్తున్నారు.

అందుబాటులో లేని గొర్రెలు

జిల్లాలోని లబ్ధిదారులకు గొర్రెలను అందించేందుకు కర్ణాటకలోని కొప్పల్, రాయచూరు జిల్లాలను తొలుత నిర్ణయించారు. మండల స్థాయిలో గొర్రెల కొనుగోలు కమిటీలు లబ్ధిదారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించి గొర్రెలను కొనాల్సి ఉంది. ఆయా ప్రాంతాల్లో జిల్లా అవసరాలకు సరిపోను గొర్రెలు లేకపోవడం, అక్కడ విక్రయించేందుకు అందుబాటులో ఉన్న గొర్రెలు లబ్ధిదారులకు నచ్చకపోవడం వంటి కారణాలతో జిల్లాలో పంపిణీ ప్రక్రియలో జాప్యం నెలకొంది. రాయలసీమ ప్రాంతంలోని కర్నూల్, కడప జిల్లాలో జిల్లా అధికార యంత్రాంగం మరోసారి పర్యటించి అక్కడి గొర్రెలను పరిశీలించారు. ఇక్కడి వాతావరణ పరిస్థితులకు సరిపోవడంతో పాటు, అక్కడ అమ్మకానికి కొంతమేరకు గొర్రెలు అందుబాటులో ఉండడంతో గొర్రెలను కొనేందుకు నిర్ణయించారు. ఆగస్టు అనంతరం అక్కడ గొర్రెలను కొనుక్కొని ఇప్పటివరకు 1,377 మంది లబ్ధిదారులకు మాత్రమే గొర్రెలను పంపిణీ చేశారు. సబ్సిడీ పథకం కింద కొనుగోలు చేసిన గొర్రెలకు పశుసంవర్ధకశాఖ పూర్తి బీమా సదుపాయం కల్పిస్తోంది. జిల్లాలో ఈ పథకం కింద సేకరించిన గొర్రెల్లో ఇప్పటివరకు 1,997 గొర్రెలు మృతి చెందాయని అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. పరిశీలన అనంతరం మృతి చెందిన గొర్రెలను గుర్తించి వాటికి బీమా మొత్తం అందిస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 160 గొర్రెలకు బీమా మొత్తం ఇచ్చి, ఆ డబ్బుతో తిరిగి గొర్రెలను కొని లబ్ధిదారులకు అందజేశారు.

పైసలే వాపసు ఇస్తమంటున్నరు..



హన్వాడ మండల కేంద్రంలో 91 మంది గొర్రెల యూనిట్ల కోసం డీడీల రూపంలో డబ్బు కట్టాం. నేటికీ గొర్రెలు ఇవ్వడం లేదు. ఏమైందని అధికారులను అడిగితే గొర్రెలు ఇవ్వం.. అందరికి ఒకేసారి డబ్బు ఇస్తామని పశువైద్యాధికారి చెబుతున్నారు.

- గంగాపురి యాదవ్, హన్వాడ

రైతుల ఒత్తిడి మేరకు తిరిగి ఇస్తున్నం..



లబ్ధిదారుడి వాటా చెల్లించాక ఒక్కో యూనిట్‌కు 20 గొర్రెలు, ఒక మేకపోతు, సీడ్, మందులు, రవాణా, ఇన్సూరెన్స్ అందజేస్తాం. ఇంకా 10,552 మందికి గొర్రెలను అందజేయాల్సి ఉంది. గొర్రెలను అందజేయడం ఆలస్యమవుతుంది కాబట్టి మా డబ్బు మాకివ్వాలని రైతుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. పైసలు వాపస్ కావాలంటున్న రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుని కలెక్టర్ అకౌంట్ నుంచి లబ్ధిదారుడి అకౌంట్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తాం.

- బి.మధుసూదన్‌గౌడ్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి

దర్జాగా.. నల్లబెల్లం అక్రమ రవాణా

» రైతుల ముసుగులో దుర్వినియోగం
» మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధికంగా రవాణా



బుద్ధతండాలో నాటుసారా తయారీదారులను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు (ఫైల్)



హాజీపూర్‌లో నల్లబెల్లం తరలిస్తున్న ఆటోను పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు (ఫైల్)

అచ్చంపేట రూరల్, మార్చి 8 : రాష్ట్రంలో నిషేధించిన నల్లబెల్లంపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపుతున్నా క్షేత్రస్థాయిలో పూర్తిగా అరికట్టలేకపోతున్నారు. అందుకు చట్టాలలో ఉన్న లొసుగులు ఒక వైపు కాగా, మానవ దైనందిన, వ్యవసాయ, పశుపోషణ కార్యక్రమాల్లో బెల్లం వాడకం మరోవైపు అని చెప్పకోవచ్చు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని బేగంబజార్‌లో బెల్లం హోల్‌సెల్ మార్కెట్‌లో రైతు అవసరాల నెపంతో గ్రామాలకు సరఫరా అవుతోంది. దానిని ఆసరా చేసుకుని అక్రమ మద్యం తయారీదారులు బాహాటంగా పట్టణాల నుంచి గ్రామాలకు సరఫరా చేస్తుండగా అధికారులు అడ్డుకోలేకపోతున్నారు. అధిక మొత్తంలో గుడుంబా తయారీదారులు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి గూడ్స్ ఆటోలు, డీసీఎంలలో లోడ్లకు లోడ్లు బెల్లంను అక్రమంగా తుప్పపట్టిన వాహనాల్లో తరలిస్తున్నారు. పట్టుబడితే తుప్పపట్టిన వాహనాలు జప్తు అయినా పోయేదేమిలేదని బరితెగిస్తున్నారు. అచ్చంపేట సీఐ సర్కిల్ పరిధిలో 2021 సంవత్సరం నుంచి 2023వరకు నమోదైన కేసులను పరిశీలిస్తే నల్లబెల్లం అక్రమ రవాణా ఎంత జోరుగా సాగుతుందో ఇట్టే అర్థమవుతుంది. 2021 నుంచి 2023 సంవత్సరం వరకు 58,919కిలోల నల్లబెల్లంను పట్టుకోగా 683 కేసులు నమోదు చేసి 122 వాహనాలను జప్తు చేసి 929మందిని బైండోవర్ చేయడం, ముగ్గురిపై పీడీయాక్ట్ ప్రయోగించడం జరిగిందని ఎక్సైజ్ సీఐ సూర్యకృష్ణ తెలుపడాన్ని బట్టి అక్రమ నల్లబెల్లం వాడకం తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

అక్రమ నల్లబెల్లం రవాణా ఇలా...

హైదరాబాద్‌లోని బేగం బజార్ నుంచి రైతుల ముసుగులో గుడుంబా తయారీదారులు తమ పంటలు, పశువుల పోషణ నిమిత్తం తమ ఆధార్‌కార్డులను చూపి దర్జాగా తరలిస్తుస్తున్నారు. అధిక మొత్తంలో సరఫరా చేసే వారు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి వ్యవసాయానికి మాత్రమే ఉపయోగించేలా ముద్రించి ఉన్న నల్లబెల్లాన్ని పెద్ద ఎత్తున భారీ వాహనాల్లో గుట్టుగా తరలిస్తున్నారు.

చట్టంలోని లొసుగుల ఆధారంగా..

వ్యవసాయం, పశుపోషణ నిమిత్తం ముద్రించబడి ఉన్న నల్లబెల్లంను అక్రమార్కులు రైతుల ముసుగులో కొనుగోలు చేస్తూ నిషేధిత సారా తయారీకి వినియోగిస్తున్నారు.

1973 యాక్ట్ ప్రకారం ఒక వ్యక్తి వద్ద పది కిలోలకు మించి బెల్లం నిల్వలు ఉండరాదు. అంతకు మించి ఉన్నట్లయితే నేరంగా పరిగణించవచ్చు. అదే ఫుడ్ అండ్ గ్రెయిన్స్ యాక్ట్ జాగరీ లైసెన్సు ఉన్న వారు 100కిలోల వరకు నల్లబెల్లంను కలిగి ఉండి లెడ్జర్‌ను మెయింటైన్ చేస్తూ విక్రయించిన వారి వివరాలు అందులో పొందుపరుస్తూ పదిహేను రోజులకొకసారి సంబంధిత ఎక్సైజ్ శాఖకు తెలుపుతూ ఉండాలి. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు అమ్మకందారులు విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు.

నల్లబెల్లంపై ఉక్కుపాదం మోపుతున్నాం



అక్రమ నల్లబెల్లంపై నిర్దిష్టమైన కఠిన చర్యలు తీసుకుంటున్నాం. తరచుగా స్టేషన్‌హౌజ్ ఆఫీసర్లు, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లతో రైడ్‌లు చేపట్టి దొరికిన వారిపై కేసులు నమోదు చేసి బైండోవర్‌లు, రిమాండ్ చేస్తున్నాం. మార్పు రానివారిపై పీడీ యాక్ట్‌ను ప్రయోగిస్తున్నాం.

- సూర్యకృష్ణ, ఎక్సైజ్ సీఐ, అచ్చంపేట

శ్రీశైలానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు



బస్టాండ్‌లో బస్సులను పర్యవేక్షిస్తున్న ఆర్ఎం శ్రీదేవి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 8 : శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీశైలం వెళ్లే భక్తులకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఆర్ఎం వి.శ్రీదేవి, డీఎం సుజాత దగ్గరుండి పర్యవేక్షించారు. దాదాపు 30 ప్రత్యేక బస్సులు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నడిపినట్లు వారు తెలిపారు.

ప్యాసింజర్ రైలుకు తగ్గిన టికెట్ ధరలు



ఇటిక్యాల రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కుతున్న ప్రయాణికులు

ఇటిక్యాల, మార్చి 8 : కొవిడ్ కారణంగా రద్దయిన రైళ్లను తిరిగి ప్రారంభించినా అవి ఎక్స్‌ప్రెస్‌గా మారడంతో ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే అధికారులు ఇటీవల ప్యాసింజర్ రైలు టికెట్ ధరలను తగ్గించారు. మార్చి ఒకటో తేదీ నుంచి ఈ ధరలు అమల్లోకి వచ్చినట్లు ఇటిక్యాల రైల్వేస్టేషన్ మాస్టర్లు తెలిపారు. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ట్రైన్ నెం 07670 కాచిగూడ నుంచి గుంతకల్ వెళ్లే రైలు, గుంతకల్ నుంచి బోధన్‌కు వెళ్లే 07671 ప్యాసింజర్ రైలు టికెట్ ధరలు తగ్గించినట్లు వారు వివరించారు. గతంలో నాలుగు స్టేషన్ల వరకు ఇటిక్యాల నుంచి కర్నూల్‌కు రూ.30 ఉండగా మార్చి ఒకటో తేదీ నుంచి రూ.10కి తగ్గించారు. ఇటిక్యాల నుంచి మహబూబ్‌నగర్‌కు రూ.25, కాచిగూడకు రూ.40 చార్జీ ఉందన్నారు. ప్రస్తుతం ప్యాసింజర్ రైళ్లను యదావిధిగా నడిపిస్తూ గతంలో ఉన్న చార్జీలు నిర్ణయించడంతో ప్రయాణికుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

మిగతా ప్యాసింజర్ రైళ్ల టికెట్ ధరలు తగ్గించాలి

రైల్వే ఉన్నతాధికారులు ప్రయాణికుల సౌకర్యాన్ని గుర్తించి మిగతా ప్యాసింజర్ రైళ్ల టికెట్ ధరలు తగ్గించాలని కోరుతున్నారు. రైలు నెం 17436 ఉదయం కర్నూల్ నుంచి కాచిగూడ వెళ్లే రైలు, 17254 సికింద్రాబాద్ నుంచి గుంటూరు వెళ్లే రైలు ఎక్స్‌ప్రెస్ చార్జీలు తగ్గిస్తే ప్రయాణికులపై భారం తగ్గుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వీడ్కోలు పార్టీకి వెళ్తూ రోడ్డు ప్రమాదం

» విద్యార్థి మృతి, మరో ఇద్దరికి గాయాలు



సమీర్ (ఫైల్)

అలంపూర్ చౌరస్తా, మార్చి 8 : తాను చదివే కళాశాలలో వీడ్కోలు సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్తూ ముగ్గురు విద్యార్థులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఒక విద్యార్థి మృతి చెందగా, మరో ఇద్దరు గాయాలతో బయటపడ్డారు. పోలీసులు, కళాశాల విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం భీమవరం గ్రామానికి చెందిన ఖాదర్‌బాష, ఆశాబేగంలకు ఇద్దరు కుమారులున్నారు. పెద్ద కుమారుడు సమీర్(19) అలంపూర్ చౌరస్తాలోని వైష్ణవి ప్రైవేటు కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఓవైపు పరీక్షలు జరుగుతుండగానే కళాశాల యాజమాన్యం గురువారం రాత్రి వీడ్కోలు సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విద్యార్థులు సమీర్, చిరంజీవిలు కలిసి మానవపాడు మండలం చెన్నిపాడు గ్రామంలో ఉంటున్న తోటి మిత్రుడు సాయికుమార్‌ను తీసుకుని ఒకే బైక్‌పై కాలేజీకి బయలుదేరారు. మార్గమధ్యలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఎదురుగా వస్తున్న ఆటో వీరి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురు విద్యార్థులు గాయాలపాలయ్యారు. వీరిని కర్నూల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సమీర్ మృతి చెందాడు. మిగతా ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమీర్ మృతితో భీమవరం గ్రామంలో విషాదం నెలకొంది. రాత్రి సమయాల్లో ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తే విద్యార్థులు ఎలా హాజరవుతారని, మారుమూల పల్లెలకు బస్సులే లేవు.. అదీ అర్ధరాత్రుళ్లు పిల్లలు ఎలా ఇళ్లకు చేరుకుంటారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడి తండ్రి ఖాదర్‌బాష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు. ఈ విషయంపై కళాశాల యాజమాన్యాన్ని సంప్రదించినా వారెవరూ అందుబాటులోకి రాలేదు.

ఫేర్‌వెల్ పార్టీకి అనుమతి లేదు : డీఐఈవో హృదయరాజు

వైష్ణవి ప్రైవేటు కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీ నిర్వహణకు అనుమతి తీసుకోలేదు. అయినా పరీక్షల సమయంలో ఇలాంటి కార్యక్రమాలు.. అందునా రాత్రుళ్లు నిర్వహించడం మంచిది కాదు. భవిష్యత్ ఉన్న విద్యార్థి మృతి చెందడం బాధాకరం. కళాశాలపై విచారణ చేసి, చర్యలు తీసుకుంటాం.

చిన్నపిల్లలను అపహరించేందుకు యత్నం

» గ్రామస్థులు అడ్డుకోవడంతో పరార్

నాగర్‌కర్నూల్ క్రైం, మార్చి 8 : చిన్న పిల్లలను గుర్తు తెలియని దుండగులు ఆటోలో అపహరించుకుని వెళ్లేందుకు ప్రయత్నించారు. గమనించిన గ్రామ యువకులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా పిల్లలను వదిలిపోయిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని ఉయ్యాలవాడలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇద్దరు పిల్లలు రోడ్డుపై ఆడుకుంటుండగా ఆటోలో వచ్చిన గుర్తు తెలియని దుండగులు వారిని బెదిరించారు. పిల్లలను ఆటోలో ఎక్కించుకుని వెళ్తుండగా ఒక పిల్లాడి తండ్రి గమనించి ఆటోను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వారిని వదిలి పారిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆగంతకులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఘటన జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో జరగడంతో గ్రామస్థులు, చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

పారిశుధ్య కార్మికుడి అదృశ్యం

» కేసు నమోదు



చిట్యాల రమేశ్ (ఫైల్)

జడ్చర్ల, మార్చి 8 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడు ఒకరు అదృశ్యమయ్యాడు. ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న చిట్యాల రమేశ్ ఈనెల 4న మధ్యాహ్నం సమయంలో ఇంట్లో నుంచి బహిర్భూమికి వెళ్లాడు. నేటికీ తిరిగి రాకపోవడంతో ఆయన ఆచూకీ కోసం కుటుంబీకులు వెతికారు. జాడ కానరాకపోవడంతో రమేశ్ భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బెల్ట్ దుకాణంలో మద్యం పట్టివేత

జడ్చర్ల, మార్చి 8 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం మాచారం గ్రామంలోని ఓ బెల్ట్ దుకాణంలో మద్యాన్ని అమ్ముతుండగా పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గ్రామంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఓ కిరాణం దుకాణంలో బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్నాడన్న సమాచారం మేరకు శుక్రవారం జడ్చర్ల పోలీసులు దాడులు నిర్వహించారు. బెల్ట్ దుకాణాన్ని అదే గ్రామానికి చెందిన పల్లె రాములు నిర్వహిస్తున్నట్లుగా గుర్తించి, దుకాణంలో ఉన్న సుమారు రూ.రెండు వేలు విలువ గల ఆరున్నర లీటర్ల మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహిళలు

తెలకపల్లి, మార్చి 8 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దగ్గర మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అందించే అన్ని రకాల సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సింగిల్ విండో ఉపాధ్యక్షుడు మామిళ్లపల్లి యాదయ్య, జడ్పీటీసీ సుమిత్ర, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

● కొల్లాపూర్: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజుయాదవ్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులైన కవిత, వసుంధర, మౌనిక, అనిత, పద్మలను శాలువాలతో సన్మానించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, అధ్యాపకుల కుర్మయ్య, రమేష్‌కుమార్, శివుడు, స్వామి సాగర్, జగన్నాథం, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

● చారకొండ: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని తహసీల్దార్ కేసీ ప్రమీల అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అంతార్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది తహసీల్దార్ కేసీ ప్రమీల, నాయబ్ తహసీల్దార్ విద్యాధరిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మంజులతో పాటు మహిళా సిబ్బందికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ మహమ్మద్ నబి తదితరులు పాల్గొన్నారు.

● కోడేరు : మానవ సృష్టికి మూలం అమ్మ అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్మికులను శాలువాతో సన్మానించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి రవితేజ, కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

● కొల్లాపూర్: ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఇందిరాగాంధీ అభిమాన సంఘం అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు పట్టణ మహిళలకు మహిళా దినోత్సవం సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ సన్మానించారు. మహిళలకు పండ్లు, బెడ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.

మహిళలు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

● పెంట్లవెల్లి : మహిళలు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామజ్యోతి కార్యాలయ సమీపంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఆశ కార్యకర్తల సంఘం జిల్లా నాయకురాలు శివలీల, ఐద్వా మహిళా సంఘం అధ్యక్షురాలు లావణ్య, గ్రామపంచాయతీ సిబ్బంది చిట్టెమ్మ, రజిత, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

● నాగర్‌కర్నూల్ టౌన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయురాలు సావిత్రమ్మను శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వార్డెన్ చెన్నయ్య, బుసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, వెంకటశెట్టి, బాలస్వామి, ప్రభాకర్, శ్రీనివాసులు, బాలస్వామిరావు, కృష్ణయ్య, యశోదరెడ్డి, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

● కల్వకుర్తి: మహిళలు ఏ రంగంలో కూడా తక్కువ కాదని నిరూపిస్తున్నారని కల్వకుర్తి సీఐ బి.నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం మహిళా ఉద్యోగులను, పలువురు మహిళలను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

నిజమైన స్నేహితులు వీళ్లే



స్నేహితుని వైద్యం కోసం ఆర్థిక సహాయం చేస్తున్న తోటి మిత్రులు

ఉప్పునుంతల మార్చి 8: కలిసి చదువుకున్న స్నేహితులలో ఎవరికి ఆపద వచ్చినా వెంటనే అక్కడ వాలిపోయి వారిని ఆదుకుని నిజమైన స్నేహితులు అనిపించుకున్నారు. ఉప్పునుంతల జిల్లాపరిషత్ పాఠశాలలో 2005 పదవ తరగతి చదివిన విద్యార్థులు తమ మిత్రుడు ఇటీవల గాయపడగా, చికిత్స కోసం శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల బల్మూరు మండలం మహాదేవ్‌పూర్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన ఉప్పునుంతల గ్రామం కొత్త రాంనగర్‌కు చెందిన జానయ్య చికిత్స కోసం రూ 22వేలను అతని భార్యకు అందజేశారు.

ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో సీసీ రోడ్లు

అచ్చంపేట టౌన్, మార్చి 8: ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేసుకుంటామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి పూజ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామనాథం, గణేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో యువ విజ్ఞాన కార్యక్రమానికి దరఖాస్తులు

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 8: అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలో చేపడుతున్న యువ విజ్ఞాన అవాగాహన కార్యక్రమానికి ఈ నెల 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు చెందిన ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు పొంది ఉండాలని, 8వ తరగతిలో కనీసం 60 శాతం మార్కులు పొంది ఉండాలని పేర్కొన్నారు. అలాగే స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో పాల్గొన్న వారికి 5 శాతం, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి మరో 15 శాతం అదనపు అర్హత కల్పిస్తారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఇస్రో ఆధ్వర్యంలో అహ్మదాబాదు, బెంగళూరు, షిల్లాంగ్, తిరువనంతపురం, డెహ్రాడూన్, శ్రీహరికోట, హైదరాబాదు అంతరిక్ష కేంద్ర శిబిరాల్లో రాకెట్ ప్రయోగాలపై శాస్త్రవేత్తలు, అధికారులతో అవగాహన కల్పిస్తారన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిను సంప్రదించాలని ఆయన సూచించారు.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

కల్వకుర్తి, మార్చి 8 : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలోని ఆరవ వార్డులో తాగునీటి ఎద్దడి ఉందని స్థానికులు ఆశాదీప్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. సొంత డబ్బుతో బోరు డ్రిల్లింగ్ చేయించి తాను మోటారును ఏర్పాటు చేశారు. శుక్రవారం బోరు మోటారును ఆయన ప్రారంభించారు. గ్రామస్తులకు నీటి సమస్య లేకుండా ఉండేందుకు బోరును ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. నాయకులు కాయితీ సాయిరెడ్డి, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి మాచారంలో నేత్ర వైద్య శిబిరం

మన్ననూర్, మార్చి 8: అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో అనూష ప్రాజెక్టు ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శంకర్ నేత్రాలయ వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఈ నెల 9 నుంచి 17 వరకు నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్ జలంధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరవుతున్నారని, నల్లమల ప్రాంత ప్రజలు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పరమేశ్వరా.. పాహిమాం

మహా శివరాత్రి పర్వదినాన్ని భక్తులు భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. శుక్రవారం జిల్లా అంతటా భక్తుల రద్దీతో శివాలయాలు కిటకిటలాడాయి. ఉమామహేశ్వరం, సోమేశ్వరాలయంతో పాటు పలు ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరమేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు.

ఉమామహేశ్వరానికి పోటెత్తిన భక్తులు

- స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి దంపతులు, ఎంపీ పి.రాములు

అచ్చంపేట/టౌన్, మార్చి 8: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమామహేశ్వర క్షేత్రానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచే కాక నల్గొండ, హైదరాబాద్, కర్నాటక నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి



ఉమామహేశ్వరాలయంలో భక్తుల పూజలు

వచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్‌రెడ్డి దంపతులు ఉమామహేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఈవో శ్రీనివాస రావు, చైర్మన్ కందూరి సుధాకర్‌లు శాలువాలతో వారిని సత్కరించారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు ఉమామహేశ్వరుడ్ని దర్శించుకున్నారు. అర్చకులు వీరయ్య, రాజశేఖర్, చంద్రశేఖర్, రవికుమార్‌లు భక్తులకు పూజలు చేయించారు. ఆలయం వద్ద సిద్దాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. అచ్చంపేట సీఐ రవీందర్ ఆదేశాల మేరకు ఎస్సై రాము పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రైవేటు వాహనాలను కొండపైకి వెళ్లకుండా కొండదిగువన ఉన్న భోగమహేశ్వరం వద్దనే నిలిపి వేశారు. దాదాపు 30వేల మంది భక్తులు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే, పట్టణంలోని ఆలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. పట్టణంలోని భ్రమరాంబ ఆలయంతో పాటు భక్తమార్కండేయ ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయాలలోని శివాలయాలలో తెల్లవారుజామునుంచే భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల కమిటీ చైర్మన్‌లు నల్లపు శ్రీనివాసులు, చంద్రశేఖర్, వనం పర్వతాలు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తమార్కండేయ ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. ఆలయాల వద్ద రాత్రి జాగారాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, భజనలు, కోలాటాలు, కీర్తనలతో పాటు నృత్య ప్రదర్శన నిర్వహించారు.

నాగర్‌కర్నూల్‌లో..

కందనూలు: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో శివనామస్మరణ మార్మోగింది. పాత మార్కెట్ యార్డులోని శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పట్నం సురేష్‌శర్మ రుద్రాభిషేకం, అభిషేకాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రాంనగర్ కాలనీలో గల రామాలయంలోని శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్, ఎర్రగడ్డలోని వినోభానగర్ కాలనీలో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నర్వ వెంకటేశ్వరశర్మలు రుద్రాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. శివపార్వతుల



నాగర్‌కర్నూల్‌లో పరమ శివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కల్యాణోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

పంచామృత, ఫలరసామృత, అభిషేకాలు, బస్మాభిషేకం, బిల్వాభిషేకం శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.

ఉపవాస దీక్షలు చేపట్టారు. భక్తులు పలు దేవాలయాల్లో భజనలు నిర్వహించారు. మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వినూత్న రీతిలో భక్తిని చాటుకున్న దంపతులు

మహాశివరాత్రిని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన హకీం, ప్రసన్న దంపతులు



ఉమామహేశ్వరుడిని దర్శించుకున్న ఎంపీ పోతుగంటి రాములు

వినూత్న రీతిలో తమ భక్తిని చాటుకున్నారు. ప్రతి రోజు ఒక శివలింగం పుట్ట మట్టితో తయారు చేసి 365 శివలింగాలను చేసి మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 365మట్టి శివలింగాలను శ్రీశైలం మల్లన్న సమక్షంలో నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు.



ఉమామహేశ్వరంలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దంపతులు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి దంపతులు

కార్యక్రమం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, భక్త భజన బృందం సభ్యులు తెలిపారు.

● లింగాల, మార్చి8: మండలంలో శివరాత్రి పర్వదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివాలాయలను అందంగా అలంకరించారు. లింగాలకు సమీపంలోని చెన్నంపల్లి వెళ్లే మార్గంలో ఉన్న శి

వెంకటమ్మ, ఈవో ప్రసాద్ తదితరులు ఉన్నారు.

● పెద్దకొత్తపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని దేవునితిర్మలాపూర్, పెద్దకొత్తపల్లి, కల్వకోల్ తదితర గ్రామాల్లోని ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టి శివునికి ప్రత్యేక

సోమేశ్వరాలయంలో మార్మోగిన శివనామస్మరణం

కొల్లాపూర్: దట్టమైన నల్లమల అడవుల మధ్య చుట్టూ కృష్ణానది తీరాన వెలసిన లలితాంబిక సోమేశ్వరాలయంలో శంభో శంభో శివ శివ శంభో నామస్మరణంతో మారుమోగింది. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొల్లాపూర్ మండల పరిధిలోని సోమశిల గ్రామంలో పురాతన ప్రాచీనమైన లలితాంబిక సోమేశ్వరాలయాన్ని భక్తులు భారీ సంఖ్యలో సందర్శించారు. ముందుగా కృష్ణానది తీరాన పుణ్యస్నానాలు ఆచరించి మహిమ గల సోమేశ్వరున్ని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఒకే మంటపంలో ద్వాదశ జ్యోతిర్లింగాలు కలిగిన ఆలయంగా ప్రసిద్దిగాంచిన లలితాంబిక సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమశిల లలితాంబిక సోమేశ్వర దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొల్లాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో, కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని శివాలయాల్లో



లలితాంబిక సోమేశ్వరాలయంలో కిక్కిరిసిన భక్తులు



సంగమేశ్వరాలయంలో వేపధార శివలింగాన్ని పూలతో అలంకరించిన దృశ్యం



లలితాంబిక సోమేశ్వరాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగదీశ్వర్‌రావు దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు ప్రత్యేక పూజా నిర్వహించి శివాలయాలను దర్శించుకున్నారు.

● సంగమేశ్వరాలయంలో...

మహాశివరాత్రి సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆరాధ్య దైవంగా పూజించే సంగమేశ్వరాలయంలో శుక్రవారం తెల్లవారుజామున బ్రాహ్మీ మూహుర్తంలో వేపధార శివ లింగాన్ని రుద్రాభిషేకం నిర్వహించి గర్భగుడిలో ప్రత్యేక అలంకరణలతో అలంకరించారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు మహాశివరాత్రి సందర్భంగా సంగమేశ్వరాలయాన్ని సందర్శించుకుని కృష్ణానది తీరాన స్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు.

● చారకొండ: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని శివాలయంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని శిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలోని శివాలయంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో మల్లెల రఘు ఆధ్వర్యంలో పూజారులు స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, శివపార్వతుల కల్యాణం రుద్ర హవనం కార్యక్రమాలు చేపట్టారు. అదే

వాలయంలో అనేక దైవకార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని అంబట్‌పల్లి, ధారారం, శాయిన్‌పేట, అప్పాయిపల్లి, బాలాజీతండా తదితర గ్రామాల్లో ఉన్న ఆలయాలను సందర్శించి పూజలు జరిపారు.

● వెల్దండ: మండలంలోని అన్ని గ్రామాలలో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లోని ఆలయాలలో భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. గుండాల అంబారామలింగేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన

పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు దేవునితిర్మలాపూర్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని, శివున్ని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వి.సత్యం, ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

● పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, పెంట్లవెల్లి, గోప్లాపూర్ తదితర గ్రామాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లేశ్వరం కృష్ణానది తీరంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక



చారకొండలో శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



గుండాల అంబారామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి దంపతులు



తాదూరు మండలం మేడిపూర్ గ్రామంలో సహస్ర లింగేశ్వరునికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

విధంగా మండల కేంద్రంలోని శివాలయం, దుర్గమాత దేవాలయంలో ఉదయం ధ్వజారోహణము, స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్త భజన బృందం సభ్యుల ఆధ్వర్యంలో భక్తులు, గ్రామ పెద్దలు పార్వతీపరమేశ్వరులను మంగళవాయిద్యాల నడుమ కల్యాణ మంటపం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. వేదమంత్రాల నడుమ అంగరంగా వైభవంగా స్వామివారి కల్యాణం జరిగింది. భక్తులు కనుల పండువగా స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. భక్త భజన బృందంచే భజన

వేడుకల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలనుంచి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు అంబారామలింగేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు చేశారు. అంతకుముందు ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. నాయకులు భూపతిరెడ్డి, ఆనంద్‌కుమార్, సంజీవ్‌కుమార్, వెంకటయ్యగౌడ్, పర్వత్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, జంగయ్యయాదవ్, మోతీలాల్, జయప్రకాష్,



కల్వకుర్తిలో శివపార్వతుల కల్యాణోత్సవం

స్నానాలు చేసి శివున్ని దర్శించుకున్నారు. అదేవిధంగా మంచాలకట్టలో పురాతనమైన శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

● తాడూరు: మండలంలోని మేడిపూర్, అంతారం, ఐతోల్, సిర్సవాడ, గుట్టలపల్లి, తాడూరు తదితర గ్రామాల్లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కల్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మేడిపూర్‌లో సహస్రలింగేశ్వరుని మూల విరాట్‌కు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. మొత్తంగా మండల వ్యాప్తంగా శివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

తెలకపల్లి: శివపార్వతుల కల్యాణోత్సవం వివిధ గ్రామాల్లో వైభవంగా నిర్వహించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వివిధ ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని శివాలయం దగ్గర పెద్ద ఎత్తున శివపార్వతుల కల్యాణం జరిపించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మండల పరిధిలోని పెద్దూరు, నెల్లికుదురులో నిర్వహించిన శివరాత్రి మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. సింగిల్ విండో డైరెక్టర్ రాజమహేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి దంపతులు, ఆయా గ్రామాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

● తిమ్మాజిపేట: భక్తిమార్గం ద్వారానే మనిషికి ముక్తి లభిస్తుందని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని నేరేళ్లపల్లి, మారేపల్లి, అమ్మపల్లి గ్రామాలల్లోని శివాలయాల్లో నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొని శివున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు అమ్మపల్లి, మారేపల్లి గ్రామాల్లో ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ బహదూర్, పీసీసీ సభ్యులు మల్లయ్యగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం



శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

బాలరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాధవులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నాగసాయిలు, మనోహర్, కృష్ణయ్య, శ్రీశైలంయాదవ్, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

వంట గ్యాస్ ధర తగ్గింపుతో ఊరట

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి

కల్వకుర్తి, మార్చి 8 : మహిళా దినోత్సవం, మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్రమోదీ వంట గ్యాస్ ధర 100రూపాయలు తగ్గించి మహిళలకు ఊరట కల్పించారని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి హర్షం ప్రకటించారు. కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో శక్తికేంద్ర ఇన్‌చార్జీల ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, శక్తి కేంద్ర రాష్ట్ర ఇన్‌చార్జి శేఖర్‌జీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ మహిళా దినోత్సవం నాడు ప్రధాని మోదీ నిర్ణయం కోట్లాది మంది మహిళలకు మేలు చేసిందన్నారు. ఉజ్వల స్కీంను మరో ఏడాదిపాటు అమలు చేయాలని నిర్ణయించిందని ఈ పథకం ద్వారా రూ.300లకే సబ్సిడీ సిలిండర్ వస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్, బీజేపీ నాయకులు విజయ్, అభిలాష్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, రవిగౌడ్, నరసింహ, సురేందర్‌గౌడ్, వివేకానంద, చందు తదితరులు ఉన్నారు.

12న అచ్చంపేటలో పశువుల సంత వేలం

అచ్చంపేటటౌన్, మార్చి 8: అచ్చంపేట మునిసిపాలిటీ పరిధిలో ఈ నెల 12న పశువుల సంత వేలం పాట ఉంటుందని మునిసిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు తమ డిపాజిట్ డబ్బును కమిషనర్, మునిసిపాలిటీ అచ్చంపేట పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అచ్చంపేట బ్రాంచి నందు డిమాండ్ డ్రాఫ్ట్ రూపేణ ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5గంటలలోపు చెల్లించి మునిసిపల్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

తైబజార్ వేలంలో పాల్గొనే వారు రూ.10వేలు రుసుము చెల్లించి కార్యాలయం నందు దరఖాస్తు ఫారం పొందవలెనన్నారు. దరఖాస్తుదారుడు గృహ యజమాని ఆస్తిపన్ను రశీదు, దస్తావేజులు, బ్యాంక్ ఖాతా ఆరు నెలల స్టేట్‌మెంట్, పాస్ బుక్, చెక్‌బుక్ సమర్పించాలన్నారు.

పశువులు, మేకలు, గొర్రెల సంత వేలంలో పాల్గొనే వ్యక్తులు రూ. 15వేలు చెల్లించి కార్యాలయం నందు దరఖాస్తు పొందాలన్నారు. ఈ నెల 15న జరిగే వేలంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కల్వకుర్తిలో శివపార్వతుల కల్యాణం

కల్వకుర్తి: పట్టణంలోని శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణం శుక్రవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. వేదమంత్రాల నడుమ అంగరంగా వైభవంగా స్వామి వారి కల్యాణం జరిగింది. భక్తులు స్వామివారి కల్యాణాన్ని కనులార తిల కించారు.

కల్యాణానికి మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం దంపతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, ప్రముఖ పారిశ్రామిక వేత్త, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు జూలూరు రమేష్‌బాబు, ప్రముఖ న్యాయవాది బృంగి అమరేందర్, నాయకులు రమేష్, శివాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.